



కిటకిటలాడుతున్న ఆనందగిరి

ఆడికృత్తిక ఉత్సవాలు



నేత్రపర్వం.... తెప్పోత్సవం

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమార స్వామి ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి తెప్పోత్సవం నేత్రపర్వంగా సాగింది. శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామిని అలంకార మండపంలో విశేషంగా అలకరించి మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య నారద పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు.తెప్పలపై అధిష్ఠింపజేసి పూజలు చేశారు. అనంతరం విద్యుత్ దీపకాంతుల మధ్య పుష్కరిణిలో తెప్పపై విహరించిన కుమారస్వామిని దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.ఈవో ఎస్‌వీఎస్ఎన్ మూర్తి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

- శ్రీకాళహస్తి



కన్నులపండువగా కల్యాణోత్సవం

పాకాల మండలం ఊట్లవారిపల్లె సమీపంలోని ఆనందగిరి (పాళ్యంకొండ)పై ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వళ్లీ దేవసేన సమేత కళ్యాణ సుబ్రమణ్యస్వామికి మంగళవారం ఉదయం కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.కళ్యాణోత్సవానికి పూజ సామగ్రి, పూలమాలలను ఎమ్మెల్యే పులివర్తి నాని సమర్పించారు. స్వామివారికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆడికృత్తికను పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి ఉదయం నుంచీ రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. పుష్పకావిళ్లు, తలనీలాలు సమర్పించి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన పల్లకిలో వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరించారు.

- పాకాల



- పాత, ఇతర ప్రాంత కేసులు కలిపి 3848మంది ఆచూకీ లభ్యం
- బాలికలు, యువతులు, మహిళల అదృశ్యంపై లోక్‌సభలో హోం శాఖ సహాయ మంత్రి వెల్లడి

తిరుపతి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బాలికలు, యువతులు పెద్ద సంఖ్యలో అదృశ్యమవుతున్నారంటూ ఇదివరకూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. రాష్ట్రం పరువు ప్రతిష్ఠలు దెబ్బ తీసేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ అప్పట్లో వైసీపీ వర్గాలు ఆయనపై విరుచుకుపడ్డాయి. అయితే తాజాగా మంగళవారం సాక్షాత్తూ లోక్‌సభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వెల్లడించిన వివరాలు గత వైసీపీ పాలకులకు చెంపపెట్టుగా పరిణమించింది. ఏపీ మొత్తం సంగతి పక్కన పెట్టి ఒక్క తిరుపతి జిల్లా వరకే చూస్తే గడచిన ఐదేళ్లలో ఏకంగా 3746 మంది బాలికలు, యువతులు, మహిళలు అదృశ్యమయ్యారు.అదే సమయంలో ఈ ఐదేళ్ల వ్యవధిలో పోలీసు యంత్రాంగం 3848 మంది ఆచూకీని కనుక్కోగలిగింది. 2019కి ముందు అదృశ్యమైన వారి, అలాగే ఇతర ప్రాంతాల్లో అదృశ్యమైన వారి ఆచూకీ జిల్లాలో లభించడం వల్ల అదృశ్యమైన వారి సంఖ్య కంటే ఆచూకీ దొరికిన వారి సంఖ్య స్వల్పంగా ఎక్కువగా కనిపిస్తోంది.

2019లో 579 మంది అదృశ్యం

ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో 2019లో 18 ఏళ్ల లోపు బాలికలు 219మంది అదృశ్యమయ్యారు.అదే ఏడాది 240మంది ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. 18 ఏళ్ళు, ఆపై వయసున్న యువతులు, మహిళలు 360మంది అదృశ్యం కాగా 347మంది ఆచూకీ తెలిసింది.ఈ రెండు కేటగిరీల్లో కలిపి ఆ ఏడాది 579మంది అదృశ్యమైనట్టు ఫిర్యాదులు అందగా 587మంది ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.

2020లో 931మంది గల్లంతు

2020లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 18ఏళ్ళ లోపు బాలికలు 349మంది అదృశ్యమైతే ఆ ఏడాదిలో 347మంది ఆచూకీ తెలిసింది. 18ఏళ్ళ యువతులు, అంతకు పైబడిన వయసు కలిగిన మహిళలు 582మంది ఆచూకీ గల్లంతు కాగా 605మంది ఆచూకీని కనుగొన్నారు. ఆ ఏడాది బాలికలు, యువతులు, మహిళలూ కలిపి 931మంది అదృశ్యమైనట్టు పోలీసులకు ఫిర్యాదులందితే 952మందిని ట్రేస్ చేయగలిగారు.

2021లో 1085మంది మాయం

2021లో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో 412మంది బాలికలు కనిపించకుండా పోగా ఆ ఏడాదిలో 428మంది బాలికల ఆచూకీని కనిపెట్టగలిగారు. అలాగే 673మంది యువతులు, మహిళలు గల్లంతు కాగా 717మంది ఆచూకీ వెల్లడైంది. ఆ ఏడాది మొత్తంగా 1085మంది బాలికలు, యువతులు, మహిళలు కనిపించకుండా పోగా 1145మంది ఆచూకీ తెలిసింది.

2022లో కనిపించకుండా పోయిన 615మంది

2022లో కొత్త జిల్లాల ప్రాతిపదికన తిరుపతి జిల్లాలో 217మంది బాలికలు గల్లంతు కాగా 211మంది ఆచూకీ కనిపెట్టారు.398మంది యువతులు,మహిళలు కనిపించకుండా పోగా 425మంది ఆచూకీ తెలిసింది. ఆ ఏడాది మొత్తంగా 615మంది అదృశ్యమైతే 636మంది ఆచూకీని కనిపెట్టారు.

2023లో 536మంది మిస్సింగ్

2023లో 192మంది బాలికలు అదృశ్యం కాగా 194మంది ఆచూకీ తెలిసింది. 344మంది యువతులు, మహిళలు గల్లంతు కాగా 324మంది ట్రేస్ అయ్యారు. మొత్తం 536మంది కనిపించకుండా పోగా 518 మందిని కనిపెట్టారు.

ఐదేళ్లలో 3746మంది అదృశ్యంపై ఫిర్యాదులు

గడచిన ఐదేళ్లలో జిల్లానుంచీ 3746మంది కనిపించకుండా పోయారని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఇందులో కేటగిరీ వారీగా చూస్తే 1389మంది బాలికలు గల్లంతు కాగా అదే కేటగిరీలో 1420మంది ఆచూకీ తెలిసింది. అలాగే 2357మంది యువతులు, మహిళలు ఆచూకీ తెలియలేదని ఫిర్యాదులందగా ఆ ఏడాదిలోనే 2418మంది ఆచూకీ తెలిసింది. మొత్తంగా ఐదేళ్ళలో ఈ రెండు కేటగిరీలూ కలిపి 3746మంది అదృశ్యం కాగా 3848మంది ఆచూకీ తెలిసింది. మంగళవారం లోక్‌సభలో టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, టీకే పార్థసారధి దీనిపై లిఖితపూర్వక ప్రశ్నలు వేయగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై వివరాలు వెల్లడించారు.

చెంగాళమ్మ దేవస్థానం ఈవో సస్పెన్షన్



సస్పెండైన ఈవో వెంకటేశ్వర్లు

తడ, జూలై 30 : అవినీతి ఆరోపణల నేపథ్యంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం ఈవో డబ్బుగుంట వెంకటేశ్వర్లు సస్పెండయ్యారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం జొన్నవాడలోని కామాక్షమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధుల గోల్‌మాల్ జరిగింది. కుంభాభిషేకం, కోటి కుంకుమార్చన పేరుతో పాలకులు రూ.కోట్లు భోంచేశారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దాతల విరాళాల లెక్కలు కూడా గల్లంతయ్యాయనే ఫిర్యాదులందడంతో ఇటీవల దేవదాయ శాఖ ఉన్నతాధికారులు మూడు రోజులపాటు విచారించారు. సుమారు 3 కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం.ఈ అవినీతిలో ముఖ్య పాత్రధారులు వైసీపీ ప్రాపకంతో పాలకమండలి పదవులు వెలగబెట్టిన వారే కాగా, అప్పట్లో పనిచేసిన ఈవోలు కూడా తాము ఆలయ పరిరక్షకులమని మరిచిపోయి అధికార పార్టీ నాయకులకు సాగిలపడ్డారు. ఆ గోల్‌మాల్‌కు జొన్నవాడ ఆలయ పూర్వ ఈవో, ప్రస్తుత చెంగాళమ్మ ఆలయ ఈవోగా పనిచేస్తున్న డబ్బుగుంట వెంకటేశ్వర్లుతోపాటు మరో నలుగురు కార్యనిర్వాహణాధికారులు వి. గిరికృష్ణ, మల్లికార్జున రెడ్డి, జానకమ్మ, కెవిటి ప్రసాద్‌లపై క్రమశిక్షణ చర్యలకు విచారణ అధికారులు సిఫారసు చేసినట్లు సమాచారం. ఆ మేరకు మంగళవారం సదరు అధికారులపై దేవదాయ శాఖ కమిషనర్ సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో నిశాంత్ రెడ్డి

వైసీపీ నేత లీలలపై కదిలిన యంత్రాంగం

- రూ.కోటి స్థలం స్వాహాపై ఆర్సీపురం మండలంలో ఆర్డీవో పరిశీలన
- నేటి విచారణకు డాక్యుమెంట్లు తేవాలని ఇరువర్గాలకు, అధికారులకు ఆదేశం

తిరుపతి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రామచంద్రాపురం మండల పరిధిలోని భూమికి తిరుపతి రూరల్ మండలం తహసీల్దార్ ధ్రువీకరించినట్లు నకిలీ రికార్డు తయారైన వ్యవహారంపై రెవెన్యూ యంత్రాంగంలో కదలిక వచ్చింది. 'వైసీపీ నేత లీలలు' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందించారు. స్థల వివాదానికి సంబంధించిన నివేదిక సమర్పించాలని ఆర్డీవో నిశాంత్‌రెడ్డిని ఆదేశించారు. దాంతో మంగళవారం ఆర్డీవో.. రామచంద్రాపురం మండలం సి.రామాపురంలోని సర్వే నెంబరు 73/3 భూమిని పరిశీలించారు. బాధితుడు కె.పురుషోత్తమ రెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆర్సీపురం మండలంలో ఉన్న తన భూమిలోని 10 సెంట్లను తిరుపతి రూరల్ మండల తహసీల్దార్ ఇచ్చినట్టు నకిలీ 1-బీ, అడంగల్‌ను ప్రైవేట్ మీ-సేవ లేదా ఇంటర్నెట్ సెంటర్లో సృష్టించారన్నారు. దీనికి ఆర్సీపురం, రూరల్ మండలాల ఉద్యోగులు కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. అనంతరం ఆ భూమిని డిల్లీరాణి (భర్త వైసీపీ నేత భానుకుమార్ రెడ్డి) పేరున డాక్యుమెంట్ నెంబరుగా (2282/2022)గా రిజిస్టర్ చేశారని, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో పూర్తిస్థాయి డాక్యుమెంట్లను బుధవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగే విచారణకు తేవాలని ఇరువర్గాలతోపాటు అక్కడి రెవెన్యూ అధికారులను ఆర్డీవో ఆదేశించారు.

రేణిగుంట- సీఆర్ఎస్ మధ్య ప్రత్యేక రైలుమార్గం



వినాయకనగర్ వద్ద మొదలైన పనులు

తిరుపతి(సెంట్రల్), జూలై 30: రేణిగుంట- సీఆర్ఎస్ మధ్య ప్రత్యేక రైలు మార్గం ఏర్పాటు చేయడానికి ఉన్నత స్థాయి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు వినాయకనగర్ నుంచి రైల్వేస్టేషన్ వరకు నిర్మాణ పనులు ప్రారంభించారు. తిరుపతి- రేణిగుంట రైల్వేస్టేషన్ల మధ్య రోజు రోజుకూ రైళ్ల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ఉన్న రెండు రైలు మార్గాలు చాలడం లేదు. మరోవైపు మరమ్మతులు చేయడానికి రైలు పెట్టెలను సీఆర్ఎస్‌కు తీసుకెళ్లడానికి, తిరిగి తీసుకురావడానికి కూడా ఇబ్బందిగా మారింది. దీనివల్ల పలు రైళ్ల రాకపోకలకు ఆలస్యం జరుగుతోందని ఉన్నతస్థాయి అధికారులు గుర్తించారు. అలాగే రేణిగుంట సీబీఐడీ కాలనీ వద్ద గూడ్స్‌షెడ్ యార్డ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనుల కోసం రూ.25 కోట్లు నిధులు కూడా మంజూరవడంతో కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించారు. మంగళవారం వినాయకనగర్ సమీపంలో అడ్డుగా ఉన్న రైలు పట్టాలను తొలగించే పనులు చేపట్టారు. ఈ ప్రత్యేక రైలుమార్గం పూర్తయితే తిరుపతి - రేణిగుంట రైల్వేస్టేషన్ల మధ్య రైళ్ల రాకపోకలకు ఆలస్యం సమస్య తీరనుంది.

పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై ప్రత్యేక కాల్‌సెంటర్

తిరుపతి(కలెక్టరేట్), జూలై 30: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 94417 25450 ఫోన్ నెంబరుకు ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని లేదా వాట్సప్ ద్వారా మెసేజ్ చేయవచ్చన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, అంటువ్యాధుల వ్యాప్తి సమస్యలపై ఫిర్యాదు చేయాలని కోరారు. రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి, డీఎల్‌పీవో రూపారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

23మంది సిబ్బంది సస్పెన్షన్

చిల్లకూరు, జూలై 30:చిల్లకూరు మండలంలో 2023-24వ ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడిన 23మంది సిబ్బందిని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సస్పెండ్ చేశారు. మంగళవారం చిల్లకూరు మండల కార్యాలయ సమీపంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపాధి పనులకు సంబంధించి తనిఖీలు, గ్రామసభలు నిర్వహించి తయారు చేసిన నివేదికలను ప్రజావేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ రూ. 16,56,33,689విలువైన పనులు జరగ్గా రూ. 2,66,56,677లకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. 9,03,478 రూపాయలు రికవరీ, 1,28,500 రూపాయలు పెనాల్టీ వేయడం జరిగిందన్నారు.అవకతవకలకు పాల్పడిన కలవకొండ, పారిచర్లవారిపాళెం, తమ్మినపట్నం, వరగలి, ఏరూరు, కడివేడు, బూదనం, ఓడూరు, ఎగువరాజుపాళెం, మోమిడి, చేడిమాల, తూర్పుకనుపూరు, నెలబల్లిరెట్టపల్లి, ముత్యాలపాడు, తీపనూరు, బల్లవోలు గ్రామాలకు చెందిన 16మంది ఎఫ్ఏలను, ఐదుగురు టీఏలను, ఇద్దరు జేఈలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. క్వాలిటీకంట్రోల్ డీఈ వేణుగోపాల్, ఏపీడీ వరప్రసాద్, ఎస్‌టీఎం కోనయ్య, ఎంపీడీవో భానుమూర్తిరావు, ఎస్ఆర్పీ రవి, ఏపీవో గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

ఆరేళ్ల చిన్నారిపై వృద్ధుడి అత్యాచారయత్నం

చిల్లకూరు, జూలై 30:ఆరేళ్ల చిన్నారిపై 70 ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన వుదంతమిది. పోలీసుల కథనం మేరకు...చిల్లకూరు మండలంలోని ఓ పాఠశాల వద్ద ఆరేళ్ల చిన్నారి ఆడుకుంటుండగా వెంకటయ్య అనే వృద్ధుడు తినుబండారాలు ఇస్తానని ఆశ చూపాడు. సమీపంలోని ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి ప్రయత్నించాడు. చిన్నారి తల్లిదండ్రులకు విషయం తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టంకింద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్ల పోస్టింగ్స్‌పై సర్కారు కొత్త నిబంధనలు

- ఎన్నికల ముందు పనిచేసిన మండలం, సొంత రెవెన్యూ డివిజన్, నియోజకవర్గంలో ఇవ్వరు

తిరుపతి(కలెక్టరేట్), జూలై 30: ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాల నుంచి సొంత జిల్లాకు వచ్చే 42 మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్ ఇచ్చే విషయమై సర్కారు కొత్త నిబంధనలు విధించింది. ఎన్నికల ముందు పనిచేసిన మండలం, సొంత రెవెన్యూ డివిజన్, నియోజకవర్గ పరిధిలో పోస్టింగ్ ఇవ్వకూడదని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను మంగళవారం రాత్రి అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపింది. ఇందుకోసం నెల్లూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో కమిటీ వేసింది. ఈ కమిటీ నిర్ణయం మేరకు పోస్టింగ్స్ ఉంటాయి. ఈ లెక్కన చూస్తే చాలామంది తహసీల్దార్లు పక్క జిల్లాకు వెళ్లే పరిస్థితి కనబడుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీతో అంటకాగిన తహసీల్దార్ల గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయ్యింది.

చంద్రగిరి

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.48 కోట్లు

తిరుమల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.48 కోట్లు లభించింది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ సోమవారం లెక్కించి, మంగళవారం ఉదయం ప్రకటించింది. సోమవారం 65,874 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 23,782 మంది తలనీలాలు సమర్పించారు.

పింక్ బస్ సేవలను సద్వినియోగం చేసుకోండి



జంగావాండ్లపల్లె వైద్య శిబిరానికి హాజరైన వైద్య సిబ్బంది

భాకరాపేట, జూలై 30: తిరుపతి స్విమ్స్ వారిచే నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సోమశేఖర రెడ్డి తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండలంలోని జంగావాండ్లపల్లె, తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీలలో మంగళవారం ఈ పరీక్షలు నిర్వహించారు. ఏడు మందిని స్విమ్స్‌కు రెఫర్ చేశారు. టీడీపీ నాయకులు మురళీ, చంద్రశేఖర్, రమేశ్‌రెడ్డి, రమణారెడ్డి, రాజగోపాల్ నాయుడు, శేఖర్‌గౌడ్, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, నాగమణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో హోటళ్ల వద్ద వ్యర్థాలు వేసేందుకు..

రెండు బిన్ల వ్యవస్థను ఏర్పాటు చేయండి

● టీటీడీ అధికారులను ఆదేశించిన ఈవో



తిరుమల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని అన్ని హోటళ్లతో పాటు తినుబండారాల విక్రయ ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించేందుకు రెండు చెత్త బిన్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తుల నుంచి అభిప్రాయాన్ని పొందడానికి ఫిర్యాదులు, సూచనల బాక్స్‌ను కూడా ఏర్పాటుచేయాలన్నారు. తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో రెస్టారెంట్లు, జనతా క్యాంటీన్లు, ఏపీటీడీసీ హోటళ్లపై సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి తదితరులు పాల్గొన్నారు. ఈవో మాట్లాడుతూ.. తిరుమలలోని అన్ని హోటళ్లలో చెత్తను తడి, పొడిగా సేకరించాలన్నారు. హోటళ్ల ఆవరణలో వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. ఆహారపదార్థాల ధరలతో ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రెస్టారెంట్లు, జనతా క్యాంటీన్లు తప్పనిసరిగా తమ హోటళ్ల పేర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి సమర్పించాలన్నారు. తిరుమలలోని అన్ని క్యాంటీన్ల నిర్వాహకులకు ఆగస్టు 5వ తేదీ తర్వాత ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ శిక్షణ ఇస్తుందని, తర్వాత క్యాంటీన్లు, తినుబండారాలను తనిఖీ చేస్తామన్నారు. వాటర్ బాటిళ్లు కూడా రూ.20కి మించి విక్రయించకూడదని, తనిఖీ సమయంలో నిర్దేశించిన మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేలితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అన్నప్రసాదం, దాతల విభాగం, ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యకలాపాలు, సమస్యలను కూడా ఈవో సమీక్షించారు. డిప్యూటీఈవోలు రాజేంద్రకుమార్, సెల్వం, ఆశాజ్యోతి, అదనపు హెల్త్‌ఆఫీసర్ సునీల్‌కుమార్, క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మర్షి పీఠాన్ని సందర్శించిన పులివర్తి నాని



రామచంద్రాపురం, జూలై 30: మండలంలోని రామాపురం బ్రహ్మర్షి పీఠాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం సందర్శించారు. పీఠంలోని లక్ష్మీనారాయణస్వామిని దర్శించుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి, జిల్లా నాయకులు జనార్ధన్‌చౌదరి, నరసింహారెడ్డి, హరిప్రసాద్, రామిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ధనంజయరెడ్డి, రవికుమార్ ఉన్నారు.

తలకోనలో వ్యాపార గదులకు వేలం

ఎర్రావారిపాలెం, జూలై 30: తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని మూడు గదులలో ఏడాదిపాటు వ్యాపారం జరుపుకొనేందుకు ఆగస్టు ఒకటవ తేది ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్టు ఈవో జయకుమార్ తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనేవారు రూ.5వేలు ధరావత్తు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

3న జరిగే భోగ్ భండారోని విజయవంతం చేయండి

తిరుపతి రూరల్, జూలై 30: వేదాంతపురం పంచాయతీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో ఉన్న హథీరాం బావాజీ ఆలయ ప్రాంగణంలో ఈనెల 3న శనివారం జరిగే భోగ్ భండారోని జయప్రదం చేయాలని ధర్మకర్త భూక్యా శివనాయక్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బంజారాల సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ప్రతిఏటా భోగ్ భండారోని జరుపుకుంటామని, నగరంలోని బంజారాలు ఎక్కువసంఖ్యలో హాజరై విజయవతం చేయాలని కోరారు. శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి బంజారాల సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. బంజారాల ఆరాధ్యదైవమైన హథీరాం బావాజీ ఆలయాన్ని ప్రపంచంలో తొలిసారిగా తిరుపతిలో నిర్మిస్తున్నామని, దీని నిర్మాణానికి వివిధ రాష్ట్రాలకు చెందిన బంజారా జాతి ప్రజలు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు.

వెటర్నరీ కాలేజీలో సదస్సు ప్రారంభం



బ్రోచర్‌ని ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ మూర్తి, శ్రీలత, బ్రహ్మయ్య తదితరులు

తిరుపతి రూరల్, జూలై 30: ఎస్వీ వెటర్నరీ కళాశాలలోని మైక్రోబయాలజీ విభాగంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్)ఆర్థిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఐదురోజుల సదస్సు మంగళవారం ప్రారంభమైంది. అతిథిగా హాజరైన ఎస్వీమెడికల్ కళాశాల మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణమూర్తితో వర్సిటీ డీన్ డాక్టర్ కె.వీరబ్రహ్మయ్య, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సీహెచ్ శ్రీలత, ఏడీ డాక్టర్ పి.జగపతిరామయ్య కలసి సదస్సు బ్రోచర్‌ని ఆవిష్కరించి ప్రారంభించారు. జూనోటిక్ వ్యాధులు, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అధిగమించేందుకు వన్‌హెల్త్ అప్రోచ్ అవశ్యకతను వివరించారు. సదస్సు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీదేవి, అధ్యాపకులు డాక్టర్ టి.నాగేంద్రరెడ్డి, ఎస్వీయూ, పద్మావతి మహిళా వర్సిటీ, వైద్య కళాశాల, వెటర్నరీ కళాశాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే నాని



తిరుచానూరు, జూలై 30: నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుచానూరు సమీపంలోని ఒక ఫంక్షన్ హాలులో మంగళవారం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని వాటర్‌హెడ్ ట్యాంక్, నీటి కుళాయిలు, అండర్‌డ్రైనేజీ, వాటి అనుసంధానం, మరమ్మతులు, ఇరిగేషన్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గానికి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని, అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు.

అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించండి

మంగళం, జూలై 30: మంగళం పరిధిలోని తిరుమలనగర్‌లో గ్రామ పంచాయతీలో కోళ్లఫారాల సమీపంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్డును తొలగించాలని మంగళవారం తిరుపతి అర్బన్ మండల ఇన్‌చార్జి తహసీల్దారు అశోక్‌రెడ్డి అక్రమ నిర్మాణదారులకు సూచించారు. కోళ్లఫారాల సమీపంలో సర్వే నెంబరు 226లో నిర్మించిన అక్రమ షెడ్డును పరిశీలించి, దానిని నిర్మించిన నిర్మాణదారుడిని హెచ్చరించారు. లేనిపక్షంలో జేసీబీతో కూల్చివేస్తామన్నారు. అర్బన్ ఆర్ఐ జానీబాషా, వీఆర్వో సుమన్ పాల్గొన్నారు.



అక్రమంగా నిర్మించిన షెడ్లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి తహసీల్దారు అశోక్‌రెడ్డి

వేము కళాశాలలో నూతన కోర్సులు




ప్రిన్సిపాల్ నవీన్

చంద్రగిరి, జూలై 30: పూతలపట్టు మండలం, పి.కొత్తకోట సమీపంలోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో బీబీఏ, బీసీఏ కోర్సుల్లో నూతన కోర్సులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కిలారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీబీఏలో బిజినెస్ అనలిటిక్, బీసీఏలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుంచే అటానమస్ ప్రోగ్రామ్‌గా నిర్వహించడం చిత్తూరు జిల్లాలో ప్రప్రథమం అని తెలిపారు. ఈ కోర్సులను పూర్తిగా ఉద్యోగ శిక్షణకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దామన్నారు. అంతేకాకుండా ఈ కోర్సులకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ విత్ ఐబీఏఎస్, బెంగళూరు అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉద్యోగ సముపార్జనకు కావాల్సిన పూర్తి మెలకువలను నేర్పడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీంతో పాటు విద్యార్థులకు పరీక్ష ఫలితాలను 15 రోజుల్లోనే ప్రకటిస్తామని తెలిపారు.

వైభవంగా సుబ్రమణ్యస్వామి పుష్పపల్లకి సేవ

● భక్తులతో కిటకిటలాడిన ఆనందగిరి
● కన్నుల పండువగా కళ్యాణోత్సవం
● భక్తిశ్రద్ధలతో ఊంజల్‌సేవ



స్వామివారి ఊంజల్ సేవ



పుష్పపల్లకి సేవ

పాకాల, జూలై 30: పాకాల మండలం ఊట్లవారిపల్లె సమీపంలోని ఆనందగిరి (పాళ్యంకొండ)పై వెలసిన వళ్లీ దేవసేన సమేత కళ్యాణ సుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి పుష్పపల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన పల్లకిలో స్వామి అమ్మవార్లు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పురవీధులలో విహరించారు. సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, శకుంతల, దివ్య శివప్రసాద్, శ్రీకాంత్ నాయుడు, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున పాలకావడి, పాలాభిషేకం ఉభయదారులు కోరా సుబ్రమణ్యం నాయుడు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. ఉదయం స్వామివారి కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉభయదారులు డి.సుబ్రమణ్యం రెడ్డి, డి.రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా పురోహితులు కళ్యాణం జరిపించారు. ఎమ్మెల్యే నాని కళ్యాణోత్సవానికి పూజ సామగ్రి, పూలమాలలు సమర్పించారు. రాత్రి ఉభయదారులు ఆముదపాకల ఆదికేశవుల నాయుడు, ఆముదపాకల శ్రీహరి నాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఊంజల్ సేవ చేశారు. స్వామివారి దర్శనానికి ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. పుష్పకావళ్లు, తలనీలాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. హరోం హర నామస్మరణలతో ఆనందగిరి మార్మోగింది. మండల టీడీపీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఉదయం, సాయంత్రం వేడి పాలు అందజేశారు. రాయపాటి హరి (మోటకంపల్లె), కె.సురేష్ చౌదరి (నేంద్రగుంట)లు భక్తులకు 40 వేల లడ్డూలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, ఈవో యువరాణి, ఆలయ ప్రధాన అర్చకులు హెచ్ఎన్ కృష్ణమూర్తి శర్మ, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో షార్ ఉద్యోగి దుర్మరణం



ప్రమాదంలో మృతి చెందిన షార్ ఉద్యోగి నరేంద్ర

సూళ్లూరుపేట, జూలై 30 : సూళ్లూరుపేట సమీపంలోని పిండిపాలెం క్రాస్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో షార్ ఉద్యోగి మలిశెట్టి నరేంద్ర (37) మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు షార్‌లోని కంప్యూటర్ విభాగంలో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న నరేంద్ర మోటారు సైకిల్‌పై సూళ్లూరుపేట వైపు వస్తుండగా పిండిపాలెం క్రాస్ రోడ్డులో ఓ డాబాహోటల్ వద్ద ఆగివున్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.అతడి జేబులో ఉన్న ఆధార్ కార్డు, లైసెన్సు ఆధారంగా అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం వెంకటరాజుపల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.సూళ్లూరుపేట సమీపంలోని షార్ ఉద్యోగుల కాలనీ కేఆర్‌పాలెంలో నివాసం ఉంటున్న నరేంద్ర ఉదయం మోటారు సైకిల్‌పై డ్యూటీకి వెళ్లి మధ్నాహ్నం ఇంటికి వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు.భోంచేసి తిరిగి డ్యూటీకి వెళ్తున్నట్లు చెప్పిన ఆయన ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఎందుకు వెళ్లాడనేది తమకు తెలియడం లేదని ఆయన భార్య పోలీస్ స్టేషన్ వద్ద కన్నీరుమున్నీరయ్యారు.షార్ గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మృతుడి భార్య, బంధువులను ఓదార్చారు.

శెట్టిపల్లె సమస్యపై దృష్టిపెట్టండి



మౌర్యకు పుష్పగుచ్ఛమిస్తున్న సుగుణమ్మ తదితరులు

తిరుపతి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): శెట్టిపల్లె సమస్య పరిష్కారానికి దృష్టిపెట్టాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కోరారు. ఈ మేరకు కమిషనర్ మౌర్యను మంగళవారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో దీర్ఘకాలంగా ఉన్న పలు సమస్యలపై ఆమెతో చర్చించారు. నాయకులు చినబాబు, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, బీజీ కృష్ణ యాదవ్, ఊట్ల సురేంద్రనాయుడు, ఆర్సీ శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్, దినకర్, జయకుమార్ ఉన్నారు.

వైసీపీ శ్రేణులతో షిర్డీకి ప్రత్యేక రైలు

తిరుపతి(సెంట్రల్), జూలై 30: చంద్రగిరి నియోజకవర్గంలోని పలువురు వైసీపీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి షిర్డీకి ప్రత్యేక రైల్లో తీసుకెళ్లారు. తిరుచానూరు రైల్వే స్టేషన్ నుంచి 24 కోచ్‌లతో మంగళవారం బయల్దేరిన ఈ రైలు అక్టోబరు రెండో తేదీన తిరిగి రానుంది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను ఏడాదికి ఒక పుణ్యక్షేత్రానికి తీసుకెళుతున్నామని చెప్పారు.

మూట్ కోర్టు పోటీల్లో లా విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అప్పారావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 30: మూట్ కోర్టుపై నిర్వహించిన పోటీల్లో ఎస్వీయూ లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. హైదరాబాదులోని అంబేడ్కర్ లా కాలేజీలో కాకా వెంకటస్వామి స్మారక జాతీయ స్థాయి పోటీలు చేపట్టారు. ఇందులో 16 బృందాలు పోటీ పడ్డాయి. వీటిలో వర్సిటీ ఐదేళ్ల లా విద్యార్థుల బృందం విజేతగా నిలిచింది. ఈ బృందంలో విద్యార్థులు దివాకర్ జ్యోతికుమార్, ఉమాశ్రిత ఉన్నారు. వీరికి తెలంగాణ హైకోర్టు జడ్జి సుధ చేతుల మీదుగా రూ.5వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వర్సిటీ ఇన్‌చార్జి వీసీ అప్పారావు అభినందించారు.



వీసీకి వినతి పత్రం ఇస్తున్న నాగేశ్వరరావు

ఎన్‌సీఎస్‌కి అఫ్లియేషన్ ఇవ్వండి

ఎన్ఎస్‌యూ వీసీకి వినతి

తిరుపతి రూరల్, జూలై 30: విజయనగరానికి చెందిన ఎన్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే వాల్మీకి రీసెర్చ్ సెంటర్ ఆన్ రామాయణకు తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీ అఫ్లియేషన్ కోసం సంస్థ ట్రస్టీ నిశ్చల నాగేశ్వరరావు వర్సిటీ అధికారులకు వినతి సమర్పించారు. మంగళవారం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఇతర అధికారులతో వర్సిటీలో సమావేశయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రామాయణానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ఈకేంద్రం ద్వారా పరిశోధించడం, ఆర్టికల్స్ ప్రచురించడం, దేశంలో వివిధ భాషల్లో ఉన్న గ్రంథాలని సంగ్రహించడం, ఇతర అంశాలను విశ్లేషించనున్నట్లు వివరించారు. విజయనగరంలో సెప్టెంబరులో శ్రీమద్రామాయణంపై మూడు రోజుల సదస్సు కూడా జరుపతలపెట్టామన్నారు. దీనిపై వీసీ మాట్లాడుతూ.. నిబంధనలు అనుసరించి అఫ్లియేషన్‌ని పరిశీలిస్తామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆర్‌జే రమాశ్రీ, అకడమిక్ డీన్ రజనీకాంత్‌శుక్ల, ఫైనాన్స్ ఆఫీసర్ వైవీ కృష్ణారావు, ఐక్యూఎస్ డైరెక్టర్ సతీష, ప్రాక్‌శాస్త్రి ప్రోగ్రాం డైరెక్టర్ సచ్చిదానందమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామాలయంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ



పుట్టమన్ను సేకరిస్తున్న అర్చకులు

తిరుపతి (కల్చరల్), జూలై 30: తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో బుధవారం నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం జరిగింది. మూడ్రోజులపాటు జరిగే పవిత్రోత్సవాల్లో గృహస్తులు రూ.500 టికెట్ కొని పాల్గొనవచ్చు. ఉత్సవాల సమయంలో టీటీడీకి చెందిన అన్నమయ్య ప్రాజెక్టు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కళాకారులు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తారు.

టెర్రర్ సృష్టిస్తున్న గ్రామ సింహాలు

● కుక్కల దాడిలో గాయపడుతున్న ప్రజలు

మంగళం, జూలై 30: మంగళం పరిధిలోని పంచాయతీలలో ప్రజలు దోమకాటు, పాముకాటుకన్నా కుక్కకాటుకు భయపడిపోతున్నారు. గత సంవత్సరం దాదాపు 530మంది కుక్కకాటుకు గురయ్యారంటే పరిస్థితి తీవ్రత అర్థమవుతోంది. ప్రతిరోజు మంగళం పీహెచ్‌సీలో కుక్క కాటుకు గురైన వారు వైద్యం కోసం కొత్త, పాత కేసులు దాదాపు ఐదు నుంచి పది వరకు వస్తూనే ఉన్నాయి. ఇక్కడ ఇతర మందులకన్నా కుక్కకాటుకు వేసే రెబీస్ ఇంజక్షన్ ఎక్కువగా వినియోగించబడుతున్నాయి. ప్రతి రోజు చిన్నపిల్లలు, మహిళలు, పెద్దలపై గ్రామ సింహాలు దాడి చేసి గాయపరుస్తూనే ఉన్నాయి. అత్యవసర పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ముందుగా రోడ్లపై శునకాలు ఉన్నాయో లేవో చూసుకుని ఇంటి నుంచి బయటకు రావాల్సి వస్తోంది. ఒక్కో వీధిలో ఐదు నుంచి 10 కుక్కలు ఉన్నాయి. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని పీహెచ్‌సీలలో నమోదు అవుతున్న కుక్కల దాడిలో గాయపడ్డ కేసుల కన్నా మంగళం పీహెచ్‌సీలో నమోదు అవుతున్న కేసులు ఎక్కువగా ఉన్నట్లు అధికారుల లెక్కలు వెల్లడిస్తున్నాయి. రోడ్లపై ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాహనదారుల వెంట కూడా ఈ శునకాలు పరిగెడుతూ తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. కొన్నిసందర్భాల్లో వాహనదారులు కిందపడి ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు.



కుక్కకాటుకు గురై వస్తున్న వారి సంఖ్య ఎక్కువే

- డాక్టర్ జయంతి, మంగళం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్

ఈ పీహెచ్‌సీకి ప్రతిరోజు కుక్కకాటుకు గురైన వారు నలుగురి నుంచి ఐదుగురు వరకు వస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు, కుక్కకాటుకు గురై వస్తున్నారు. కుక్కకాటుకు గురైన వారి కోసం యాంటీ రాబిస్ వ్యాక్సిన్ స్టాక్ ఉంది. 2021లోనే పంచాయతీ వారికి ఈ విషయం గురించి చెప్పాం. కానీ వారు స్పందించలేదు. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఎస్పీకి తెలుగు యువత సత్కారం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 30: ఎస్పీ సుబ్బరాయుడిని మంగళవారం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్‌గౌడ్, డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి తదితరులు సత్కరించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విషయంపై వారు ఈ సందర్భంగా చర్చించారు.

కపిలతీర్థంలో వైభవంగా ఆడికృత్తిక






ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం - వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి తిరువీధి ఉత్సవం

తిరుపతి (కల్చరల్), జూలై 30: తిరుపతి కపిలేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆడికృత్తిక ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం నిర్వహించగా, సాయంత్రం తిరువీధి ఉత్సవం జరిగింది. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీకృష్ణవర్మ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నెమలి వాహనంపై సుబ్రమణ్యస్వామి దర్శనం



చంద్రగిరి, జూలై 30: చంద్రగిరిలోని శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి, నెమలి వాహనంపై చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ శైవాంగ పండితులు శివకుమార్ శర్మ, చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు



సుబ్రహ్మణ్య స్వామి

భాకరాపేట, జూలై 30: చిన్నగొట్టిగల్లు మండలం ఎగవూరు గ్రామం అనుములబండపై వెలసి ఉన్న వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కావిళ్ల చెల్లింపులు చేపట్టారు. భక్తులకు ఆలయ ధర్మకర్త గుమ్మడి కృష్ణమూర్తి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఎర్రావారిపాలెం: మండలంలోని చింతగుంట పంచాయతీ పోలివాండ్లపల్లెలో వెలసిన వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. రాత్రి స్వామి అమ్మవార్లు నెమలి వాహనంపై పోలివాండ్లపల్లె, నాగినేనివారిపల్లెలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఆలయ ధర్మకర్త కల్ప రామయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణోత్సవం



తిరుపతి రూరల్, జూలై 30: తుమ్మలగుంట రోడ్డులో లక్ష్మీశ్రీనివాసనగర్‌లో ఉన్న భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు సుగంధద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడికి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయధర్మకర్త చెంగారెడ్డి, ఉమాపతిరెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ లీలాప్రకాశ్, అర్చకులు దివాకర్‌స్వామి, వంశీస్వామి, ధర్మాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



పాకాల, జూలై 30: పాకాల మండలం ఊట్లవారిపల్లె సమీపంలోని ఆనందగిరిపై వెలసిన వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మెట్లమార్గం ద్వారా మోకాళ్లపై ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

స్విమ్స్ వర్సిటీలో పీజీ కోర్సులకు నోటిఫికేషన్

తిరుపతి(వైద్యం), జూలై 30: స్విమ్స్ యునివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పలు పీజీ కోర్సులకు అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రిజిస్ట్రార్ అపర్ణ ఆర్ బిట్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ నర్సింగ్, ఎంపీటీ, ఎమ్మెస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్‌లో డయాలసిస్ టెక్నాలజీ, క్లినికల్ వైరాలజీ, ఎకో కార్డియోగ్రఫీ, కార్డియాక్ కేత్ టెక్నాలజీ, పెర్ఫ్యూషన్ టెక్నాలజీ, పీజీ డిప్లొమో ఇన్ మెడికల్ రికార్డ్స్, స్పెషలైజ్డ్ నర్సింగ్ తదితర కోర్సులకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 8వ తేదీలోపు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు స్విమ్స్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ఆక్రమణలో వైష్ణవాలయం





వైష్ణవాలయ పరిశీలన - మహావిష్ణువు విగ్రహం

వాకాడు, జూలై 30 : వాకాడు మండలం తిరుమూరులో శిథిలావస్థలో ఉన్న వైష్ణవాలయంలోని మహావిష్ణువు విగ్రహాన్ని మంగళవారం పురావస్తుశాఖ ఏడీ శివకుమార్, చరిత్రకారుడు తపతి, ఎండోమెంట్ అధికారి శశాంక్, గూడూరు ఎస్‌కెఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గోవిందు సురేంద్ర, వినోద్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోవిందసురేంద్ర మాట్లాడుతూ మైసూరు పురావస్తుశాఖ శాసన అధికారి డాక్టర్ మునిరత్నం ఆదేశాల మేరకు ఆలయాన్ని పరిశీలించామన్నారు.తిరుమూరులో శివాలయం, అమ్మవారి ఆలయాలు నిత్యం దీపధూప నైవేద్యాలు అందుకుంటున్నాయని గుర్తించామన్నారు.ఆక్రమణకు గురై శిథిలావస్థకు చేరిన వైష్ణవాలయాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, దాతలు ముందుకు రావాలన్నారు. తిరుమూరు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కుంచం చిన్నవెంకటరమణయ్య, సుందరం, మదార్‌సాహెబ్, పంచాయతీ కార్యదర్శి తిరుమూరు సురేష్ వారి వెంట వున్నారు.

పురావస్తు ఆనవాళ్లకు గుర్తింపు తెస్తాం

కోట, జూలై 30 : కోట మండలం కొత్తపట్నం చిట్టేడు గ్రామంలో ఉన్న రాజులకాలంనాటి కట్టడాలను వెలుగులోకి తీసుకువస్తామని చరిత్రకారుడు తపతి, గూడూరు ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్ర అన్నారు.కొత్తపట్నంలో పల్లవులు, చోళులు నిర్మించిన కట్టడాల ఆనవాళ్లున్నాయన్నారు. వైష్ణవాలయం శిథిలావస్థలో ఉన్నందున ఆనవాళ్ల వెలికితీసేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు.చిట్టేడు చెరువులో పలు కట్టడాలు, పొలాల్లో నిర్మించివున్న అతి పురాతన అమ్మవారి కోనేరు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయాలేవా తెలుసుకుంటామన్నారు.



చిట్టేడు చెరువులో కోనేరును పరిశీలిస్తున్న డాక్టర్ గోవిందు సురేంద్ర


పేదల సొంతింటి కల టీడీపీతోనే సాధ్యం


మీడియాతో మాట్లాడుతున్న నరసింహ యాదవ్

తిరుపతి (జీవకోన), జూలై 30: పేదల సొంతింటి కల టీడీపీతోనే సాధ్యమని తుడా మాజీ ఛైర్మన్, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహయాదవ్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని.. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో ముందుకు సాగుతోందని తెలిపారు. 2019 ముందు వరకు పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేశారన్నారు. వాటిని జగన్ పాలనలో పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ కేవలం పట్టాలను ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు అర్హతను బట్టి అందజేయనున్నట్లు తెలిపారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి రూ.4లక్షలు అందించనున్నట్లు సీఎం వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. వీటితోపాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీయే ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వనుందన్నారు. గత ప్రభుత్వం పూర్తి చేయకుండా నిలిపివేసిన ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తిరుపతి వేదికగా పార్లమెంటు టీడీపీ కార్యాలయంలో (ఏడు నియోజకవర్గాలకు సంబంధించి) సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి వేలాది ఎకరాల అక్రమాలు వెలుగు చూస్తున్నాయని.. బాధితులంతా కూడా బయటకు వస్తున్నారన్నారు. ప్రభుత్వం వీటిపైనా చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఊట్ల సురేంద్రనాయుడు, రాకేష్‌రెడ్డి, చేజర్ల మనోహరాచారి, గంధం బాబు పాల్గొన్నారు.

డొనేషన్లు సంపాదించడమే టీటీడీ పని కాదు

టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం


తిరుమల ఆలయం ముందు ఎల్వీ సుబ్రహ్మణ్యం

తిరుమల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): 'డొనేషన్లు సంపాదించడమే టీటీడీ పని కాదు. ఈ విషయాన్ని నేను చాలాసార్లు చెబుతూ వచ్చా. ఆ కార్యాన్ని స్వామి చూసుకుంటాడు. వచ్చిన దాంతో భక్తులకు ఎలా సేవలందించాలి, సంప్రదాయాలను ఎలా నిలబెట్టాలి, స్వామి ఉత్సవాలను ఎంత చక్కగా నిర్వహించాలి, ఇతర ప్రాంతాలకు స్వామి వైభవాన్ని ఎలా విస్తరింపజేయాలి అనే అంశాలపై టీటీడీ ఈవో, అదనపు ఈవో దృష్టిసారించాలి' అని టీటీడీ మాజీ ఈవో, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. తిరుమల శ్రీవారిని మంగళవారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ స్వామికి చక్కని కైంకర్యాలు, భక్తులకు సేవలందించడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని మనవి చేసుకుంటున్నానన్నారు. ప్రభుత్వ పక్షాన మరిన్ని సేవలు అందాల్సిన అవసరముందన్నారు. ధర్మప్రచారానికి ప్రధాన వేదిక టీటీడీ కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈవోను సోమవారం కలిశానన్నారు. అదనపు ఈవోను కూడా కలిసేందుకు ఉత్సాహంగా ఉన్నట్టు చెప్పారు. భక్తులకు ఎలాంటి సేవలందించాలనే అంశాలపై చక్కని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు ధర్మ మార్గంలో నడవడమే కాకుండా భక్తులందరినీ కూడా తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే అనేక సేవలు భక్తులకు అందుతాయన్నారు. కొత్తగా వచ్చిన అధికారులకు మంచి అనుభవం ఉందని, బాగా చేస్తారనే నమ్మకం తనకుందన్నారు. పలువురు పండితులు రాసిన అనేక గ్రంథాలు టీటీడీ వద్ద వున్నాయని, వాటిని అనేక భాషల్లో ముద్రించి సరసమైన ధరకు విక్రయించాల్సిన అవసరముందన్నారు. శ్రీవారిమెట్టు మార్గం ద్వారా కాలినడకన తిరుమలకు వచ్చి వరాహస్వామిని, శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలందరికీ స్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించానన్నారు.

వ్యాపారులు ఫుట్‌పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్పీ


ట్రాఫిక్ సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), జూలై 30: తిరుపతిలో ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశించారు. మంగళవారం డీఎస్పీ రమణకుమార్‌తో కలసి పూర్ణకుంభం సర్కిల్, సెంట్రల్ పార్కు, పలు ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లలో తనిఖీలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ట్రాఫిక్ కొంతవరకు మెరుగుపడిందన్నారు. రాంగ్ పార్కింగ్ చేయకుండా, వన్‌వేలో వెళ్లకుండా చూడాలని సిబ్బంది సూచించారు. ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జాతీయ జంప్‌రోప్ పోటీలకు బీసీఎం విద్యార్థులు



మంగళం, జూలై 30: మంగళం పరిధిలోని బాల చంద్ర మెమోరియల్ హైస్కూల్(బీసీఎం) విద్యార్థులు ఎనిమిది మంది జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికయ్యారు. దీనిపై పాఠశాల వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రియ, ప్రిన్సిపాల్ సుకన్య, పీఈటీ ప్రమీన, ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

జూనియర్ కళాశాలల్లో 'మధ్యాహ్న భోజనం' పునఃప్రారంభించాలి


కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తిరుపతి(కలెక్టరేట్), జూలై 30: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మాట ఇచ్చిన విధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలన్నారు. ఓంరాజ్, వినయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు


విద్యార్థులకు సూచనలిస్తున్న డీఎస్పీ రవిమనోహరాచారి

తిరుపతి (నేరవిభాగం), జూలై 30: విద్యార్థులు, యువత డ్రగ్స్ జోలికెళ్లి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని డీఎస్పీ రవిమనోహరాచారి సూచించారు. ఆయుర్వేద కళాశాలలో మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ క్రైం, ఈవ్ టీజింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ పెనుభూతమని, ఓసారి అలవాటైతే వారి అంతు చూసే వరకు వదలదన్నారు. విద్యావేత్తలే ఎక్కువగా సైబర్ క్రైం బారిన పడుతున్నారన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు విద్యార్థులు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వెస్ట్ సీఐ జయనాయక్, సెబ్ అధికారులు, రక్షక్ పోలీసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్ల పంపిణీ


ట్రాఫిక్ పోలీసుకు హెల్మెట్ అందజేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి (నేరవిభాగం), జూలై 30: హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు శాఖ నుంచే హెల్మెట్ వాడకాన్ని ప్రోత్సహించాలని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. మంగళవారం రాస్, పీఎఫ్ఐ స్టీల్, తిరుపతి గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ సహకారంతో ట్రాఫిక్ పోలీసులకు అవసరమైన 120 హెల్మెట్లను ఎస్పీ పోలీసులకు అందజేశారు. అలాగే 50 రేడియం జాకెట్లు, 120 వైట్ కౌబాయ్ క్యాప్స్, 30 బ్యాటన్లను కూడా ఆయా సంస్థలు వితరణ చేశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గురువారం నుంచి ద్విచక్ర వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారులు, వాహనదారులు సహకరించాలన్నారు. సిగ్నల్స్ అతిక్రమించేవారితో దురుసుగా ప్రవర్తించకుండా.. నవ్వుతూనే మాట్లాడి పెనాల్టీ వేయాలని ఆదేశించారు. ఏఎస్పీ కులశేఖర్, ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్, రాస్ ఈడీ వెంకటరత్నం, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, సీఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు పాటించండి

తిరుపతి, రేణిగుంటలో డీఆర్ఎం తనిఖీలు



సీఆర్ఎస్‌లో కార్మికుల వినతులు పరిశీలిస్తున్న డీఆర్ఎం - తిరుపతిలో నూతన భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న విజయకుమార్

తిరుపతి(సెంట్రల్), జూలై 30: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మేనేజరు (డీఆర్ఎం) విజయకుమార్ మంగళవారం తిరుపతి, రేణిగుంట రైల్వేస్టేషన్లతోపాటు రైల్వే కోచ్ రిపేరు షాపు (సీఆర్ఎస్)లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తొలి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సీఆర్ఎస్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికసంఘాల నేతలు తమ సమస్యలపై డీఆర్ఎంకు వినతి పత్రాలిచ్చారు. తర్వాత తిరుపతికి చేరుకుని నూతన భవన నిర్మాణాలను తనిఖీ చేశారు. వంద శాతం నాణ్యతతోపాటు పనుల్లో వేగం పెంచి, నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణాలపై డివిజన్, స్థానిక అధికారులతో రైల్వే సేఫ్టీపై సమీక్షించారు. యార్డులో రైలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలిచ్చారు. అలాగే రేణిగుంట రైల్వేస్టేషన్ అధికారులతో సమీక్షించారు. సీఆర్ఎస్ మేనేజరు దేవసాయం, తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, సీనియర్ స్కేల్ అధికారులు మనోజ్, శ్రావణ్ కుమార్, చంద్రశేఖర్, డిప్యూటీ సీఈ ఉపేంద్రకుమార్, ఎస్ఎంఆర్ కె.చిన్నప్పరెడ్డి, మాధవరావు, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మా నేతలపై రాహుల్ వ్యాఖ్యలు సరికావు

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి



తిరుపతి (జీవకోన), జూలై 30: పార్లమెంటు వేదికగా బీజేపీ నేతలపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికావని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ గురించి రాహుల్ మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ వంటి గొప్ప వ్యక్తులు ఆర్ఎస్ఎస్‌ను పలు సందర్భాల్లో గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. మోహన్‌జీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహాభారతం గురించి ప్రస్తావన తేవడం జరిగిందని.. అందువల్ల రాహుల్‌గాంధీ చిరునామాకు మహాభారతం పుస్తకాన్ని పంపుతున్నామని.. వాటిని ఆయన చదివితే విషయాలు తెలుస్తాయని చెప్పారు. ప్రతిపక్ష నేతగా హుందాగా కాకుండా, కమెడియన్‌గా వ్యవహరిస్తున్నాడన్నారు. స్కామ్‌లకు కేరాఫ్ కాంగ్రెస్ అని బీజేపీ హయాంలో ఒక స్కామ్ అయినా ఆధారాలతో చూపించగలవా అంటూ సవాల్ విసిరారు. పదేళ్లుగా ప్రధాని మోదీ నిస్వార్థంగా సేవలందిస్తున్నారన్నారు. నేతలు వరప్రసాద్, శేఖర్, జీవన్ రాయల్, సుబ్బు యాదవ్, శరత్‌కుమార్, దయానంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించండి

పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శన



తిరుపతి (విద్య), జూలై 30: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (పీడీఎస్‌వో) నాయకులు డిమాండ్ చేశారు. ఎంఆర్ పల్లె కూడలిలో వసతి గృహాల విద్యార్థులతో కలిసి మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఆశ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఆలంబనగా ఉండాల్సిన హాస్టళ్లు అనేక సమస్యలతో వారి పట్ల శాపాలౌతున్నాయన్నారు. మంచి ఆహారంతోపాటు తాగునీరు, మరుగుదొడ్ల వసతులు కూడా ఉండటం లేదన్నారు. ఇక ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ బిల్లులను తక్షణం విడుదల చేయాలని, వంటవారు, వాచ్‌మెన్లు, తదితర పోస్టులను భర్తీచేయాలని కోరారు. నాయకులు నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం: మేయర్


కాలువను పరిశీలిస్తున్న మేయర్ శిరీష

తిరుపతి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని మేయర్ డాక్టర్ శిరీష చెప్పారు. మంగళవారం 27వ డివిజన్లోని మల్లయ్య గుంట కట్ట ప్రాంతంలో అధికారులతో కలిసి పరిశీలించారు. తాగునీటి బోరు పాడైపోయిందని, కొళాయిల ద్వారా నీరు సరిపడా రావడంలేదని స్థానిక మహిళలు మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక ఇంజనీర్ చంద్రశేఖర్, డీఈలు నరేంద్ర, రాజు, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, డివిజన్ నాయకులు చింతా రమేష్ యాదవ్, గజేంద్ర, మునికృష్ణ, బాష, శివ తదితరులున్నారు

కాలువల్లో మురుగు నిల్వ ఉండకూడదు : కమిషనర్


వివరాలు తెలుసుకుంటున్న మౌర్య

తిరుపతి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలోని చిన్న, పెద్ద కాలువల్లో మురుగు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని హెల్త్, ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ మౌర్య ఆదేశించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులతో కలసి పరిశీలించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో అక్కడక్కడా కాలువల్లో ఉన్న చెత్తను చూసి వెంటనే తొలగించాలని ఆదేశించారు. లీలామహల్, శ్మశానం కూడలి వద్ద ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. వినాయక సాగర్ వద్ద చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి, నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. హెల్త్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుని నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డీఈలు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రీలు, సెక్రటరీలు తదితరులున్నారు.

తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 30: తిరుపతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. నగరంలో ప్రభుత్వానికి సంబంధించిన జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం బాధాకరమన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు నేటినుంచి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(విద్య), జూలై 30: ఓపెన్ స్కూల్ విధానంలో 2024-25 సంవత్సరానికిగాను పదో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక విద్యాపీఠం (ఏపీఓఎస్ఎస్) సంచాలకులు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం బుధవారం నుంచి ప్రవేశాలు ప్రారంభమౌతాయని వెల్లడించారు. 14 ఏళ్లు నిండినవారు పదో తరగతిలో, పదోతరగతి ఉత్తీర్ణులై 15 ఏళ్లు నిండినవారు ఇంటర్మీడియట్‌లో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏపీ ఓపెన్‌స్కూల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుకు ఆగస్టు 27వ తేదీ చివరిరోజుకాగా అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు ఆగస్టు 28వ తేదీ అని, ఆలస్య రుసుంతో ఆన్‌లైన్‌ద్వారా ప్రవేశాలు పొందేందుకు సెప్టెంబరు 4వ తేదీ అని వివరించారు.

నేడు విద్యుత్ అదాలత్

తిరుపతి(ఆటోనగర్), జూలై 30: వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి బుధవారం పాత తిరుచానూరు రోడ్డులోని విద్యుత్ డీఈ కార్యాలయంలో 'విద్యుత్ అదాలత్' నిర్వహించనున్నారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈఈ కె.వాసుదేవరెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఈ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సూచించారు.

రికార్డుల భద్రత పక్కాగా ఉండాలి

సబ్ రిజిస్ట్రార్లకు కలెక్టర్ ఆదేశం

తిరుపతి(కలెక్టరేట్), జూలై 30: రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రికార్డుల భద్రత పక్కాగా ఉండాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లతో మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను నిబంధనల మేరకు చేయాలన్నారు. రీసర్వే, భూముల రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జేసీ శుభం బన్సల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్‌కుమార్, సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ పెండింగ్ పనులను వేగవంతం చేయండి

జిల్లాలోని రిజర్వాయర్ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం తెలుగుగంగ, గాలేరు-నగరి సుజల స్రవంతి, బాలాజి రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్ పెండింగ్ పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. అధికారులు మదనగోపాల్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

15నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ సర్వే

స్విమ్స్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న పింక్ బస్సుల క్యాంపుల ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌నుంచి మంగళవారం స్విమ్స్ అధికారులతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఎంఎల్‌హెచ్‌పీల యాప్ వివరాల మేరకు క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్న మహిళలను, పురుషులను స్విమ్స్ అంకాలజీకి తప్పకుండా వెళ్లేలా చూడాలన్నారు. జిల్లా పైలట్ ప్రాజెక్టు స్ఫూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీనుంచి క్యాన్సర్ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం పాటించండి

తిరుపతి అర్బన్, జూలై 30: కులమతాలకు అతీతంగా జీవనం సాగించాలని అర్బన్ ఇన్‌చార్జి తహసీల్దార్ అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని చెన్నారెడ్డికాలనీలో సివిల్ రైట్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అట్రాసిటీ కేసుల వివరాలను ఆరా తీశారు. కార్పొరేటర్ నరేంద్ర, ఆర్ఐ రామచంద్ర, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో తనిఖీలు


హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న అప్పారావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 30: ఎస్వీయూ ఎ-బ్లాక్ హాస్టల్‌ను ఇన్‌చార్జి వీసీ అప్పారావు తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. ఆహార నాణ్యత పెంచాలని అధికారులకు సూచించారు.

తిరుమల వీఎస్వోగా రాంకుమార్

తిరుపతికి సురేంద్ర


ఎన్టీవీ రాంకుమార్

తిరుపతి(నేరవిభాగం)/తిరుమల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): టీటీడీలో విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వీఎస్వోలను డీజీపీ బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమల వింగ్ వీఎస్వోగా విజయనగరం ఎస్బీ డీఎస్పీగా ఉన్న ఎన్టీవీ రాంకుమార్‌ను నియమించారు. ఆ స్థానంలో ఉన్న గిరిధర్‌ను మంగళగిరి హెడ్ క్వార్టర్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే తిరుపతి వీఎస్వోగా ఉన్న బాలిరెడ్డిని కూడా హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని సూచిస్తూ ఆ స్థానంలో ఎ.సురేంద్రను నియమించారు.

డ్రైనేజీ నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

గూడూరు, జూలై 30: శ్రామికనగర్‌లో డ్రైనేజీ నీరు కాలువల్లోకి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు శివకుమార్ అన్నారు. మంగళవారం శ్రామినగర్ సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కావెంకయ్య శ్రామికనగర్ ప్రాంతంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సీసీరోడ్లు నిర్మించారన్నారు. కాలనీలోని డ్రైనేజీ నీరు ప్రధాన కాలువలో కలిసే ప్రాంతంలో ఓ ప్రైవేటు కళాశాల యాజమాన్యం అడ్డుగా గోడ నిర్మాణం చేపట్టిందన్నారు. దీంతో మురుగునీరు నివాసాల మధ్య నిల్వ చేరుతుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువ మురుగునీరు సజావుగా ప్రధాన కాలువలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, బీవీరమణయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులకు
ప్రత్యేక అధికారం కల్పించాలి

పెళ్లకూరు, జూలై 30 : సర్పంచులు, ఎంపీటీసీలు, జట్పీటీసీలకు ప్రత్యేక అధికారం కల్పించాలని తీర్మానించి ప్రభుత్వానికి సిఫారుసు లేఖ పంపించినట్లు రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి, బంగారంపేట సర్పంచు దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన బంగారంపేటలో విలేకర్లతో మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీ, జిల్లా పరిషత్ ఛైర్మన్, నగర, మున్సిపల్ ఛైర్ పర్సన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఒక నెల గౌరవ వేతనాన్ని అమరావతి అభివృద్ధికి విరాళంగా ఇవ్వాలని తీర్మానించారన్నారు. గ్రామ, వార్డు వలంటీర్ల వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాని కోరినట్లు తెలిపారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం



వరిపంటను పరిశీలిస్తున్న కేవీ శ్రీనివాస్

పెళ్లకూరు, జూలై 30 : చిరుధాన్యాల సాగు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని జిల్లా వ్యవసాయాధికారి కేవీ శ్రీనివాస్ తెలిపారు. నెలబల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం చిరుధాన్యాల సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తక్కువ పెట్టుబడులతో రాగి, సజ్జ, కొర్రలు, సాములు తదితర చిరుధాన్యాల పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు. ప్రభు త్వం చిరుధాన్యాల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తుందన్నారు. రైతులు పండించిన పంటలను రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. మండల వ్యవసాయాధికారి గొడవర్తి ప్రవీణ మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా తగు మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన డ్వామా పీడీ



ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ

పెళ్లకూరు, జూలై 30 : మండలంలోని నెలబల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని అక్కగారిపేట వద్ద ఉన్న తుమ్మానుగుంట పూడికతీత పనులను పరిశీలించి కూలీల మస్టర్లను తనిఖీ చేసి నగదు చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో దయానందం, ఈసీ భాస్కర్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్ గోవర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపాలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



కోట, జూలై 30 : కోటలోని షిరిడీసాయి అక్షయ సేవా సమితి కార్యాలయంలో మంగళవారం నిరుపేద వృద్ధ మహిళకు దాతల సహకారంతో ఆదుకున్నారు. నాయుడుపేట మండలం అన్నమేడుకు చెందిన అనిత ఇటీవల భర్త చనిపోయి పిల్లలను పోషించుకుంటోంది. ఆమె కుటుంబానికి ఆసరాగా హైదరాబాదుకు చెందిన ఓరుగంటి సుధాకర్‌శర్మ దాతృత్వంతో షిరిడీసాయి అక్షయ సేవాసమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య చేతుల మీదుగా 10 వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో హేమంత్‌కుమార్‌శర్మ, దీవీ అనంతాచార్యులు, రంగనాథాచార్యులు దామోదర్, సాయిబాబా, పన్నగ సాయి తదితరులు ఉన్నారు.

సిబ్బంది కొరతతో షిఫ్ట్ డ్యూటీల్లో సమస్య

● వైద్యాధికారి రామాంజనేయులు

చిట్టమూరు, జూలై 30 : గునపాటిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత కారణంగా విధుల్లో కొంత ఇబ్బందులున్నాయని వైద్యాధికారి రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన రిలీవర్ కాక ముందే ఇంటికి అనే వార్తకు వైద్యాధికారి స్పందించారు. తాను నాలుగు గంటల వరకు డ్యూటీలో ఉండి వెళ్లానన్నారు. సిబ్బంది కొరత కారణంగా షిఫ్ట్ డ్యూటీల్లో సమస్య వచ్చిందన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

పొదుపు సంఘాలతో సమీక్ష

తడ: పొదుపు సంఘాల పనితీరు, స్త్రీనిధి రికవరీలపై మంగళవారం డీఆర్‌డీఏ డీడీ ప్రభావతి సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో ఆమె బీవోఏ, సీసీలతో సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఖాతాల అనుసంధానాల వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.

వైభవంగా ఆడికృత్తిక వేడుకలు





వేలాయుధాలతో నగరోత్సవం నిర్వహిస్తున్న భక్తులు, కోటలో పూజలు అందుకుంటున్న బాలసుబ్రహ్మణేశ్వరుడు

నాయుడుపేట టౌన్, జూలై 30 : పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలసిన వళ్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛారణల నడుమ 108 వేలాయుధాలతో పురవీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మండలంలోని చిగురుపాడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజల అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వెంకటగిరిటౌన్ : ఆడికృత్తిక పురస్కరించుకుని పట్టణంలోని ఆత్మమాలిక్ ఆధ్వర్యంలో సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. సుబ్రమణ్య స్వామిని పురవీధుల్లో 108కలశాలతో గ్రామోత్సవం చేశారు.

చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాం శ్రీవళ్లీ, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆడికృత్తిక వేడుకలు జరిగాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు కుటుంబ సమేతంగా నూరు స్థంభాల కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకాల్లో పాల్గొన్నారు. భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం అందించారు.

అరవపాళెం సుబ్రహ్మణేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కోదండ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆడికృత్తిక వేడుకలు జరిగాయి.

కోట : కోట పట్టణంలో మంగళవారం ఆడికృత్తిక సంబరాలు జరిగాయి. స్థానిక లింగాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న బాలసుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి పలు అభిషేకాలు చేసి కోట మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు కావడిలు తీసుకొని హరోహరా అంటూ నినాదాలు చేస్తూ కావడిలు మోసి మొక్కులు తీర్చుకున్నారు.





వెంకటగిరిలో కళాకారుల కేరళ వాయిద్యాలు, విశేష అలంకరణలో షణ్ముఖ స్వామి

సుందరమ్మకు ప్రత్యేక పూజలు

చిల్లకూరు, జూలై 30: చిల్లకూరు దళితవాడలోని సుందరమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆగస్టు 9,10,11 తేదీల్లో జరిగే తిరునాళ్లలో భాగంగా రెండో మంగళవారం అమ్మవారికి అంబలి పోసే కార్యక్రమం నిర్వహించారు. తప్పెట్లు వాయించుకుంటూ, యువకుల నృత్యాల నడుమ మహిళా భక్తులు సామూహికంగా అమ్మవారి ఆలయం వద్దకు అంబలి తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం పూజలు నిర్వహించారు.





ప్రత్యేకాలంకరణలో సుందరమ్మ, అంబలి పోస్తున్న భక్తులు

ఆక్రమణలో వైష్ణవాలయం



వైష్ణవాలయ పరిశీలన

వాకాడు, జూలై 30 : వాకాడు మండలం తిరుమూరులో శిథిలావస్థలో ఉన్న వైష్ణవాలయంలోని మహావిష్ణువు విగ్రహాన్ని మంగళవారం పురావస్తుశాఖ ఏడీ శివకుమార్, చరిత్రకారుడు తపతి, ఎండోమెంట్ అధికారి శశాంక్, గూడూరు ఎస్‌కెఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గోవిందు సురేంద్ర, వినోద్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోవిందసురేంద్ర మాట్లాడుతూ మైసూరు పురావస్తుశాఖ శాసన అధికారి డాక్టర్ మునిరత్నం ఆదేశాల మేరకు ఆలయాన్ని పరిశీలించామన్నారు. తిరుమూరులో శివాలయం, అమ్మవారి ఆలయాలు నిత్యం దీపధూప నైవేద్యాలు అందుకుంటున్నాయని గుర్తించామన్నారు.ఆక్రమణకు గురై శిథిలావస్థకు చేరిన వైష్ణవాలయాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, దాతలు ముందుకు రావాలన్నారు. తిరుమూరు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కుంచం చిన్నవెంకటరమణయ్య, సుందరం, మదార్‌సాహెబ్, పంచాయతీ కార్యదర్శి తిరుమూరు సురేష్ వారి వెంట వున్నారు.



మహావిష్ణువు విగ్రహం



చిట్టేడు చెరువులో కోనేరును పరిశీలిస్తున్న డాక్టర్ గోవిందు సురేంద్ర

పురావస్తు ఆనవాళ్లకు గుర్తింపు తెస్తాం

కోట, జూలై 30 : కోట మండలం కొత్తపట్నం చిట్టేడు గ్రామంలో ఉన్న రాజులకాలంనాటి కట్టడాలను వెలుగులోకి తీసుకువస్తామని చరిత్రకారుడు తపతి, గూడూరు ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్ర అన్నారు.కొత్తపట్నంలో పల్లవులు, చోళులు నిర్మించిన కట్టడాల ఆనవాళ్లున్నాయన్నారు. వైష్ణవాలయం శిథిలావస్థలో ఉన్నందున ఆనవాళ్లు వెలికితీసేందుకు అవకాశం లేకుండాపోయిందన్నారు.చిట్టేడు చెరువులో పలు కట్టడాలు, పొలాల్లో నిర్మించివున్న అతి పురాతన అమ్మవారి కోనేరు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయాలేవా తెలుసుకుంటామన్నారు.

తిరుమల వీఎస్వోగా రాంకుమార్

తిరుపతికి సురేంద్ర

తిరుపతి(నేరవిభాగం)/తిరుమల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): టీటీడీలో విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వీఎస్వోలను డీజీపీ బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమల వింగ్ వీఎస్వోగా విజయనగరం ఎస్బీ డీఎస్పీగా ఉన్న ఎన్టీవీ రాంకుమార్‌ను నియమించారు. ఆ స్థానంలో ఉన్న గిరిధర్‌ను మంగళగిరి హెడ్ క్వార్టర్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే తిరుపతి వీఎస్వోగా ఉన్న బాలిరెడ్డిని కూడా హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని సూచిస్తూ ఆ స్థానంలో ఎ.సురేంద్రను నియమించారు.



ఎన్టీవీ రాంకుమార్

నేడు విద్యుత్ అదాలత్

తిరుపతి(ఆటోనగర్), జూలై 30: వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి బుధవారం పాత తిరుచానూరు రోడ్డులోని విద్యుత్ డీఈ కార్యాలయంలో 'విద్యుత్ అదాలత్' నిర్వహించనున్నారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈఈ కె.వాసుదేవరెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఈ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సూచించారు.

తిరుపతి, రేణిగుంటలో డీఆర్ఎం తనిఖీలు



సీఆర్ఎస్‌లో కార్మికుల వినతులు పరిశీలిస్తున్న డీఆర్ఎం

తిరుపతి(సెంట్రల్), జూలై 30: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మేనేజరు (డీఆర్ఎం) విజయకుమార్ మంగళవారం తిరుపతి, రేణిగుంట రైల్వేస్టేషన్లతోపాటు రైల్వేకోచ్ రిపేరు షాపు (సీఆర్ఎస్)లో తనిఖీలు నిర్వహించారు. తొలి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సీఆర్ఎస్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికసంఘాల నేతలు తమ సమస్యలపై డీఆర్ఎంకు వినతిపత్రాలిచ్చారు. తర్వాత తిరుపతికి చేరుకుని నూతన భవన నిర్మాణాలను తనిఖీ చేశారు. వంద శాతం నాణ్యతతోపాటు పనుల్లో వేగం పెంచి, నిర్దేశించిన సమయం లోపు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణాలపై డివిజన్, స్థానిక అధికారులతో రైల్వే సేఫ్టీపై సమీక్షించారు. యార్డులో రైలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలిచ్చారు. అలాగే రేణిగుంట రైల్వేస్టేషన్ అధికారులతో సమీక్షించారు. సీఆర్ఎస్ మేనేజరు దేవసాయం, తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, సీనియస్ స్కేల్ అధికారులు మనోజ్, శ్రావణ్ కుమార్, చంద్రశేఖర్, డిప్యూటీ సీఈ ఉపేంద్రకుమార్, ఎస్ఎంఆర్ కె.చిన్నప్పరెడ్డి, మాధవరావు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో షార్ ఉద్యోగి దుర్మరణం





మృతి చెందిన షార్ ఉద్యోగి నరేంద్ర, మృతుడి భార్య, బంధువులతో మాట్లాడుతున్న షార్ గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ

సూళ్లూరుపేట, జూలై30: సూళ్లూరుపేట సమీపంలోని పిండిపాలెం క్రాస్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో షార్ ఉద్యోగి మలిశెట్టి నరేంద్ర (37) మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు షార్‌లోని కంప్యూటర్ విభాగంలో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న నరేంద్ర మోటారు సైకిల్‌పై సూళ్లూరుపేట వస్తుండగా పిండిపాలెం క్రాస్ రోడ్డు వద్ద వున్న డాబాహోటల్ వద్ద ఆగివున్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. జేబులో ఉన్న ఆధార్ కార్డు, లైసెన్సు ఆధారంగా అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం వెంకటరాజు పల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. నరేంద్ర షార్‌లో పనిచేస్తూ సూళ్లూరుపేట సమీపంలోని షార్ ఉద్యోగుల కాలనీ కేఆర్ పాలెంలో నివాసం ఉంటున్నాడు. ఉదయం ఇంటి నుంచి మోటారు సైకిల్‌పై డ్యూటీకి వెళ్లి మధ్నాహ్నం ఇంటికి వచ్చినట్లు ఆయన బంధువులు తెలిపారు. తిరిగి డ్యూటీకి వెళ్తున్నట్లు చెప్పిన ఆయన ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఎందుకు వెళ్లాడనేది తమకు తెలియడం లేదని ఆయన భార్య, బంధువులు పోలీస్ స్టేషన్ వద్ద కన్నీరు మున్నీరయ్యారు. మధ్నాహ్యం డ్యూటీకని వెళ్లిన నరేంద్ర రాత్రి 9 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో అనుమానమొచ్చిందన్నారు మృతి చెందిన విషయాన్ని సోషల్ మీడియాలో తెలుసుకొని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. షార్ గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మృతుడి భార్య, బంధువులను ఓదార్చారు. సీఐ మధుబాబుతో మాట్లాడారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీవోఏల తొలగింపు అన్యాయం

బాలాయపల్లి, జూలై 30: స్థానిక నాయకుల ఒత్తిడితో వీవోఏల తొలగింపు చర్యలు అన్యాయం అని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. మంగళవారం బాలాయపల్లి మండలంలోని మన్నూరు, కయ్యూరు, నిండలి, అలిమిలి గ్రామ పంచాయతీల్లో వేధింపులకు గురవుతున్న వీవోఏలు ఏఐటీయూసీ నాయకులతో కలసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలను తొలగించేందుకు ఆయా గ్రామాల్లోని నాయకులు అధికారులపై ఒత్తిళ్లు చేస్తున్నారని తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరుద్యోగులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాదాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కల్లూరు జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల అపహరణ

బాలాయపల్లి, జూలై 30:మండలంలోని వెంగమాంబపురం, యాచవరం, పచ్చారు చేను గ్రామాల్లో ఒకే రోజు నాలుగు ఆవులు అపహరణకు గురయ్యా యి. వెంగమాంబపురానికి చెందిన దామా గురుమూర్తి, పచ్చారుచేను గ్రామానికి చెందిన ఉప్పు శ్రీనివాసులు, యాచవరం ఎస్సీ కాలనీకి చెందిన రాజేశ్వరి, ఈశ్వరయ్యలకు చెందిన ఆవులు ఒకే రాత్రి అపహరణకు గురైనట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



గూడూరు అర్బన్, జూలై 30: స్థానిక జీఎస్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాం పంపిణీ చేసిందన్నారు. ఈ దుస్తులను కుట్టించుకునే స్తోమత లేని విద్యార్థులను గుర్తించి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటిని కుట్టించి విద్యార్థులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో మృదుల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూలీ ఆత్మహత్య



గూడూరు అర్బన్, జూలై 30: మండలంలోని చంబడిపాళెంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ వివరాల మేరకు... చంబడిపాళెంలో కొండయ్య(38) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు మద్యానికి బానిసైన కొండయ్య కుటుంబ కలహాల కారణంగా మంగళవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్సనిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శిక్షా సప్తాహ్ విజయవంతం

పెళ్లకూరు, జూలై 30: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యావారోత్సవాలలో భాగంగా శిక్షా సప్తాహ్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎంఈవో మించల శంకరయ్య తెలిపారు. తొలి రోజు బోధన సామగ్రి ప్రదర్శనతో ప్రారంభమై పునాది అభ్యసన, క్రీడా దినోత్సవం, సాంస్కృతిక దినోత్సవం, సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, సామాజిక భాగస్వామ్య దినోత్సవం తదితర కార్యక్రమాలను చేపట్టామన్నారు.

ఒకటో తేదీనే
పింఛన్లు పంపిణీ చేయాలి

తడ, జూలై 30 : సామాజిక పింఛన్లను 1వ తేదీనే లబ్ధిదారులకు పంపిణీ చేసేలా సచివాలయ ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయకుమార్ ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్ అందేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు అదేరోజు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్లను పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ఇంటి పన్నుల వసూళ్లు, ఓడీఎఫ్ సర్వే వంటి విషయాలపై సమీక్ష నిర్వహించారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు
నేటినుంచి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(విద్య), జూలై 30: ఓపెన్ స్కూల్ విధానంలో 2024-25 సంవత్సరానికిగాను పదో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక విద్యాపీఠం (ఏపీఓఎస్ఎస్) సంచాలకులు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం బుధవారం నుంచి ప్రవేశాలు ప్రారంభమౌతాయని వెల్లడించారు. 14 ఏళ్లు నిండినవారు పదో తరగతిలో, పదోతరగతి ఉత్తీర్ణులై 15 ఏళ్లు నిండిన వారు ఇంటర్మీడియట్‌లో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏపీ ఓపెన్‌స్కూల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుకు ఆగస్టు 27వ తేదీ చివరిరోజుకాగా అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు ఆగస్టు 28వ తేదీ అని, ఆలస్య రుసుంతో ఆన్‌లైన్‌ద్వారా ప్రవేశాలు పొందేందుకు సెప్టెంబరు 4వ తేదీ అని వివరించారు.

యూనియన్ బ్యాంక్‌లో పరిశీలన

కోట, జూలై 30 : కోట మండలం విద్యానగర్‌లోని యూనియన్ బ్యాంక్‌లో మంగళవారం బ్యాంక్ సేఫ్టీ అధికారులు పరిశీలన చేశారు. సోమవారం బ్యాంక్‌లో అగ్నిప్రమాదం జరిగి కంప్యూటర్లు, రికార్డులు కాలిపోయిన సంగతి తెలిసిందే. బ్యాంక్ మేనేజర్ ప్రేమ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. అదేవిధంగా నెల్లూరు యూనియన్ బ్యాంక్ రీజినల్ ఆఫీసు నుంచి ఉన్నతాధికారులు వచ్చి ప్రమాద ఘటనపై ఆరాతీసి పలు రికార్డులను పరిశీలించారు.

గిరిజన కుటుంబానికి చేయూత

నాయుడుపేట, జూలై30:నాయుడుపేట మున్సిపాలిటీలోని 5వ వార్డు శ్రీనివాసపురానికి చెందిన తుపాకుల రమణయ్యకు మంగళవారం టీడీపీ నాయకుడు పనబాక గంగబాబు చేయూత అందించారు. పక్షవాతానికి గురైన రమణయ్య భార్య సుబ్బమ్మ ఇటీవల మృతి చెందింది. బుధవారం ఉత్తరక్రియలకు అవసరమగు బియ్యం, కూరగాయలు పనబాక భూలక్ష్మి సేవా సమితి ద్వారా వారికి గంగబాబు అందజేశారు.

అనారోగ్యంతో బాలింత మృతి



నాగమ్మ (ఫైల్‌ఫొటో)

సత్యవేడు, జూలై 30: అనారోగ్యంతో బాలింత మృతి చెందిన సంఘటన సత్యవేడు మండలం పేరడం గిరిజన కాలనీలో మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు.... అంబాకం పంచాయతీ పేరడం గిరిజన కాలనీకి చెందిన నాగమ్మ(19) రెండు నెలల క్రితం తమిళ నాడులోని తిరువళ్లూరు జనరల్ హాస్పిటల్‌లో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. గత శనివారం నాగమ్మ అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం తిరుపతికి వెళ్లాల్సిందిగా రెఫర్ చేశారు. కుటుంబ సభ్యులు నాగమ్మ కాన్పు అయిన తిరువళ్లూరు జనరల్ హాస్పిటల్‌కు అంబులెన్స్‌లో తర లించారు. అక్కడ నాగమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. కాగా, నాగమ్మ మృతికి స్థానిక వైద్యాధికారుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సత్యవేడు ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సురేష్‌ను వివరణ కోరగా నాగమ్మను ఆస్పత్రికి తీసుకువచ్చే సమయానికి ఆమె ఎక్కువ ఆయాసంతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. శ్యాచురేషన్ శాతం 50 లోపే ఉండడం, హిమోగ్లోబిన్ శాతం కూడా అతి తక్కువగా ఉన్నందున మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేశామని చెప్పారు.

పెన్షన్ ఆలస్యం కాకుండా అందజేయండి



డీఆర్‌ఎం విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైల్వే పెన్షనర్లు

రేణిగుంట, జూలై 30: రెండవ కుటుంబ పెన్షన్‌ను ఆలస్యం కాకుండా త్వరిత గతిన అందజేయాలని గుంతకల్ డివిజన్ డీఆర్‌ఎం విజయ్‌కుమార్‌కు రైల్వే పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు. మంగళవారం రేణిగుంట రైల్వేస్టేషన్‌కు వచ్చిన డీఆర్‌ఎంను రైల్వే పెన్షనర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు పే కమిషన్ తరువాత ఇవాల్సిన పెన్షన్ పే ఆర్డర్లను త్వరగా విడుదల చేయాలని కోరారు. అలాగే యుఎంఐడీ మెడికల్ కార్డులు అందరికీ ఇవ్వడంతో పాటు అరవింద, అగర్వాల్ కంటి ఆస్పత్రులను రైల్వే ఉద్యోగులకు, పెన్షనర్లకు రెఫరల్ ఆస్పత్రులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షనర్లందరికీ మాన్యువల్ పద్ధతిలో పాస్‌లు ఇప్పించాలని విన్నవించారు. ఇక రేణిగుంట సంతగేటు వద్ద వంతెన నిర్మించాలని డీఆర్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పెన్షన్ సంఘం నాయకులు ఆసన్ సాహిబ్, సర్పంచ్ నాగేశం, జ్ఞానశేఖర్, రాజేంద్రన్, వెంకటేశ్వర్లు, షరీఫ్, విజయ్‌కుమార్, ముని తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్ఏ జిల్లా కార్యదర్శిగా యూసఫ్‌ఖాన్

రేణిగుంట, జూలై 30: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా కరకంబాడి పంచాయతీ కార్యదర్శి యూసఫ్‌ఖాన్ నియమితులయ్యారు. మంగళవారం శ్రీకాళహస్తిలోని పంచాయతీ డివిజనల్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాయలసీమ జోనల్ జనరల్ కార్యదర్శి ఆనంద్‌బాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీని ఎంపిక చేశారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి



ఆట స్థలం ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 30: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యా వరణాన్ని పరిరక్షించాలని ఎంఈవో రవీంద్రనాథ్ అన్నారు. బుచ్చినాయు డుకండ్రిగలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యనారాయణ తన సొంత ఖర్చుతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు లేకపోవడంతో సకాలంలో వర్షాలు కురవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ముని సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని ఖాళీ చేయండి

బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 30: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని ఖాళీ చేయాలని ఎస్ఐ వెంకట నరసింహ ఆక్రమణ దారులకు సూచించారు. క్రీడా మైదానంలో కొందరు టెంట్లు వేసుకుని ఉండటంతో ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎస్ఐ క్రీడా మైదానానికి వెళ్లి ఆక్రమణదాలతో మాట్లాడారు.సాయంత్రం లోపు క్రీడా మైదానాన్ని ఖాళీ చేయాలని చెప్పడంతో వారు అంగీకరించారు.

ప్రమాదాల నిలయంగా ఆర్టీసీ కూడలి

శ్రీకాళహస్తి, జూలై 30: శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ కూడలిలోని ఇమాం వీధి వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్టీసీ బస్టాండు రెండవ గేటు ఎదురుగా ఇమాంవీధి ఉంది. ఈ వీధి రోడ్డు స్థలాన్ని రెండు ఏళ్ల క్రితం కొందరు ఆక్రమించి దుకాణం నిర్మించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ప్రజలు రోడ్డు ఆక్రమణతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదరవుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా ఇమాంవీధి కూడలిలో ఉన్న ఆక్రమణను తొలగించారు. అయితే కొన్ని నిర్మాణ వ్యర్థాలను రోడ్డు పైనే వదలిపెట్టారు. దీంతో వాహనదారులు, సైకలిస్టులు అదుపుతప్పి గాయపడు తున్నారు. ఇమాంవీధిలో పెద్దసంఖ్యలో నివాస గృహాలు ఉండటంతో ప్రజలు అధికంగా రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద కరంగా ఉన్న వ్యర్థాలను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

రథంపై కుమారస్వామి విహారం



పురవీధుల్లో రథంపై ఊరేగుతున్న సుబ్రహ్మణ్యస్వామి

శ్రీకాళహస్తి, జూలై 30: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయం లో ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహిం చిన రథోత్సవం కన్నులపండువలా సాగింది. ముందుగా ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. విశే షంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ శ్రీవళ్లీ దేవసేన సమేత కుమారస్వామిని రథంపై అధిష్ఠింపజేసి చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు. రథంపై ఊరేగుతున్న స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎస్‌వీఎస్ఎన్ మూర్తి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

దక్షిణ కాళికాదేవికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, జూలై 30: శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామంలో వెలసిన దక్షిణ కాళికాదేవికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రాహుకాలం సమయంలో అర్చకులు అమ్మవారి మూలమూర్తిని పూజా ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం నిమ్మకాయలు, పూలమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. శ్రీకాళహస్తి పట్టణంతోపాటు పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించి హారతులు పట్టారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కాలభైరవ స్వామి ప్రాకారోత్సవం

శ్రీకాళహస్తి, జూలై 30: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కాలభైరవ స్వామికి మంగళవారం ప్రాకారోత్సవం వేడుకగా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా కాల భైరవ స్వామి సన్నిధిని శుద్ధి చేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు మేళ తాళాల మధ్య అభిషేకాలు ధూప, దీప, నైవేద్య, హారతులు సమర్పించారు. కాలభైరవ స్వామి ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించి మహద్వారం నుంచి విజయ స్థూపం వరకు వెళ్లి అక్కడి నుంచి ప్రదక్షిణగా చేసి తిరిగి ఆలయంలో కొలువుతీర్చారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

శ్రీకాళహస్తి, జూలై 30: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పదహారు కాళ్ల మండపంలో వెలసిన ఆంజనేయ స్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకించి ధూప, దీప, నైవే ద్యాలు సమర్పించారు. అనంతరం సింధూరం దిద్ది పుష్పా లతో అలంకరించారు. భక్తులు తమలపాకుల మాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తెలుగు ప్రతిభ పరీక్షల్లో సత్తా



పూజితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రేణిగుంట, జూలై 30: పట్టణంలోని డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్‌లో 9వ తరగతి చదువున్న జి.పూజిత గోదావరి తెలుగు ప్రతిభ పరీక్షల్లో సత్తా చాటిందని పాఠశాల అధినేత విక్రమ్‌శాలీ మంగళవారం తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 10న నిర్వహించిన గోదావరి తెలుగు ప్రతిభ పరీక్షల్లో పూజిత రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మంగళవారం పాఠశాలలో పూజితకు మెడల్, నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అనూష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు స్కీం వర్కర్ల ధర్నా

శ్రీకాళహస్తి, జూలై 30: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10.30గంటలకు సీఐటీయూ, అనుబంధ సంఘాల స్కీం వర్కర్లు ధర్నా చేపట్టనున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మంగళ వారం ఓ ప్రకటనతో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరిస్తున్న ఉన్డీఏ కూటమి నేతల తీరు ఆక్షేపణీయమన్నారు.

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు: ఎస్పీ



పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వృద్ధురాలి సమస్య గురించి ఆరా తీస్తున్న ఎస్పీ

రేణిగుంట, జూలై 30: గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం రాత్రి రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. తనిఖీలు చేసే సమయంలో ఓ వృద్ధురాలిని గమనించిన ఎస్పీ ఆమె ఎందుకు పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారని డీఎస్పీ, సీఐని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు తక్షణం న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా విశాఖపట్టం నుంచి వచ్చే రైళ్లల్లో ప్రత్యేక పోలీస్ పార్టీలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ భవ్యకిషోర్, సీఐ మల్లికార్జున్, ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో మెనూ పాటించకపోతే చర్యలు



గురుకుల పాఠశాలలో కూరగాయలను పరిశీలిస్తున్న ఆర్డీవో

బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 30: ఏకలవ్య గురుకుల పాఠశాలలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని సూళ్లూరు పేట ఆర్డీవో చంద్రముని సిబ్బందిని హెచ్చరించారు. బుచ్చినాయుడుకండ్రిగ లోని ఏకలవ్య గురుకుల పాఠశాలను మంగళవారం ఆర్డీవో తనిఖీ చేశారు. వంట గదిలో ఉన్న సరుకులు, కూరగాయలను పరిశీలించి ప్రిన్సిపాల్, సిబ్బం దికి పలు సూచనలు చేశారు. గురుకులంలో అనేక సమస్యలు తిష్ఠి వేశా యని, వాటిని సిబ్బంది పట్టించుకోకపోవడం ఏమటని ప్రశ్నించారు. విద్యార్థు లకు సరైన వసతులు కల్పించి నాణ్యమైన భోజనాలు పెట్టాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. కాంట్రాక్టర్ నాసిరకమైన కూరగాయలు, సరుకులను సరఫరా చేస్తే తిరిగి పంపివేయాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఇన్‌చార్జి తహసీల్దార్ చంద్రబాబునాయుడు ఉన్నారు.

పాఠశాలల్లో శుభతిథి భోజనాలు



ఏఎంపురంలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సర్పంచు శిరీష

సత్యవేడు, జూలై 30: జాతీయ విద్యావిధానం 4వ వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్యవేడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుభతిథి భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానికంగా పలువురు దాతలను సంప్రదించి వారిచేత విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఏఎంపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచు శిరీష విద్యార్థులకు పౌష్టికాహారాన్ని వడ్డించి, విద్యార్థు లతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భారతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. దాసుకుప్పం ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో రవి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి, టీడీపీ నేత లోకయ్యరెడ్డి పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండలంలోని పులియంగుంట, పిచ్చాటూరు జడ్పీ హైస్కూళ్లలో మంగళవారం టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, ఎంఈవోలు హేమమాలిని, యుగంధర్‌రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు శుభతిథి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మునిశేఖర్ రెడ్డి, రమేష్‌నాయుడు, గోపి, బాలాజీ, ఆనంద్, గుండయ్య, శివయ్య శ్రీనివాసులు, రాజా, రవి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపాళెం ప్రాథమిక, కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం విద్యార్థులకు ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య పౌష్టికా హారం అందజేశారు. కొత్తపాళెం సర్పంచు హరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేవీబీపురం: మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షుడు గోపీనాథ్‌రెడ్డి పాఠశాలలోని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

స్కూటరిస్టును ఢీకొన్న కారు

వరదయ్యపాళెం, జూలై 30: వరదయ్యపాళేనికి చెందిన రాజేంద్ర శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మంగళవారం విధులకు హాజర య్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఏజీ కంపెనీ వద్ద కారు ఢీకొనడంతో రాజేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. శ్రీసిటీ పోలీసులు కేసు నదర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక భాగస్వామ్య దినోత్సవం

వరదయ్యపాళెం, జూలై 30: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళ వారం సామాజిక భాగస్వామ్య దినోత్సవం నిర్వహించారు. కేబీజీ ప్యాలెస్ అధినేత గురుదవ్ దంపతులు విద్యార్థులు, మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఎంఈవో గున్నయ్య ప్రధానోపాధ్యాయులు రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

నారాయణవనం, జూలై 30: మండలంలోని సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణమే పరిష్కారించాలని ఎంపీపీ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. అలాగే పలు గ్రామాల్లో శ్మశానాలకు దారిలేక ఇబ్బందులు పడుతున్నారని, దారి సమస్యలను పరిష్క రించాలని కోరారు. తిరువట్యం గండిని పూడ్చాలని అధికారులు దృష్టికి తీసు వెళ్లారు. ఉపాధి హామీ పథకంలో పాడి రైతులకు 10శాతం వాటాతో మినీ గోకులాలు, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్ నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతున్నదని, ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యాధికారి కుమార్ చెప్పారు. ఆయిల్ పాం సాగుకు ప్రాధ్యానం ఇస్తూ ప్రభుత్వం పలు రాయితీలను ఇస్తోందని, రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖాధికారులు చెప్పారు. కార్యక్ర మంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన



వైకుంఠపాళి ఆడుతున్న విద్యార్థులు

ఏర్పేడు, జూలై 30: ఏర్పేడు మండలంలోని ఎస్‌వీఎస్ దత్తత గ్రామంలో బాలలకు హక్కులపై మంగళవారం అవగాహన కల్పించారు. లోకేషన్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల భాగస్వామ్యాన్ని పెంచడానికి వైకుంఠపాళి ఆటల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లల భాగస్వామ్యాన్ని పెంచడానికి వైకుంఠపాళి ఆటలు దోహదపడుతాయన్నారు. పిల్లల్లో నూతన ఆలోచనలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి వైకుంఠ పాళి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ సిబ్బంది మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

ఏర్పేడు, జూలై 30: విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని జడ్పీటీసీ డాక్టర్ కావేరి తిరుమలయ్య అన్నారు. ఏర్పేడు మండలం మునగలపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు మంజుభార్గవి, మాజీ సర్పంచు వేణుగోపానాయుడు, జడ్పీటీసీ డాక్టర్ కావేరి తిరుమలయ్య, గ్రామస్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేలురాజు, టీడీపీ నాయకులు సతీష్‌నాయుడు, వేణుగోపాల చౌదరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎండీ పుత్తూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనాన్ని అందించారు.

కుమారస్వామికి ప్రత్యేక పూజలు



కేవీబీపురం, జూలై 30: మండ లంలోని కళత్తూరు గ్రామంలో వెల సిన అంకాళమ్మ పరమేశ్వరి ఆల యంలో మంగళవారం ఆడికృత్తిక సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన పుష్కరణిలో భక్తులు స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త జయరామిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

కుమారస్వామి ఊరేగింపు



వరదయ్యపాళెం, జూలై 30: ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరించుకుని వరదయ్య పాళెంలోని జ్ఞానప్రసూనాంబ సమేత త్రయం బకేశ్వరస్వామి ఆలయంలో వెలసిన కుమార స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు వరదయ్యపాళెం పురవీధుల్లో ఊరేగారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పుత్తూరు వార్తలు

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

పుత్తూరు టౌన్, జూలై 30: మానవ అక్రమ రవాణా అరికట్టాలని సీనియర్ న్యాయవాది మురుగేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోదక దినం సందర్భంగా మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగేష్ మాట్లాడుతూ అక్రమ మానవ రవాణా నిరోధించాల్సిన బాధ్యత అందిరిపై ఉందని గుర్తు చేశారు. పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణలో ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూ ఇన్‌చార్జి వీసీకి సన్మానం



అప్పారావును సన్మానిస్తున్న టీడీపీ నేతలు

పుత్తూరు టౌన్, జూలై 30: తిరుపతిలోని వెంకటేశ్వర యూనివర్శిటీ ఇన్‌చార్జి వీసీ అప్పారావును చిత్తూరు పార్లమెంటు టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు, టీడీపీ అధికార ప్రతినిధి తుడా మాజీ డైరెక్టర్ ధనంజయులు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అప్పారావును శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణంరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం: భానుప్రకాష్



సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

వడమాలపేట, జూలై 30: నగరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎస్‌బీఆర్‌పురం నుంచి శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. వడమాలపేట మండలం ఎస్‌బీఆర్ పురం గ్రామంలో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంగళ వారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో గత పదేళ్లుగా దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామాల్లో కనీస అవస రాలను కూడా కల్పించలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగలేకున్నా ప్రజలు ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంచాయతీ రాజ్‌శాఖ పనులను ప్రాధాన్యతనిచ్చి రోడ్లు, తాగునీరు, మురుగుకాలువల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో గ్రామీణ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచు మణిరాజు, నాయకులు చినబాబు, ధనంజయ నాయుడు, పెద్దబ్బరాజు, శ్యామయ్య, రవి, వెంకటయ్య, లక్ష్మీప్రసన్న, హేమావతి, సుకుమార్, హరిరాజు, భవాని ప్రసాద్, వెంకటేశ్వరరావ్, మునిశేఖర్, ముని, రాధాకృష్ణ, శోభనాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ స్టౌ, ప్లేట్ల వితరణ



గ్యాస్ స్టౌ, ప్లేట్లును అందజేస్తున్న విజయ్‌బాబు

పుత్తూరు టౌన్, జూలై 30: పుత్తూరు మండల పరిధిలోని చిన్నరాజకుప్పంలోని అంగన్వాడీ కేంద్రానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు గ్యాస్ స్టౌ, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కంప్యూటర్‌ను కూడా వితరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీజ బాలజీ నాయుడు, రమేష్, దాసరి విజయ్ చౌదరి, అంగన్వాడీ టీచర్ భారతి, స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు విజయనాగు, ఉపాధ్యాయులు లోకనాథం, మాజీ సర్పంచ్ కృష్ణ మండడి తదితరులు పాల్గొన్నారు.